క్లుప్తంగా

నేడు అరవకూరులో 'విజయ సంకల్పయాత్ర'

కూడేరు: అరవకూరులో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ వై. ప్రణయ్‌కుమార్‌రెడ్డి విజయ సంకల్ప యాత్ర నిర్వహించనున్నారు. ఈమేరకు ఆ పార్టీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రా రెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

ఓటర్ల సవరణ జాబితా త్వరలోనే విడుదల చేస్తాం



దమ్మీ ఈవీఎంలో ఓటు వేసే విధానం గురించి అవగాహన కల్పిస్తున్న ఈఆర్‌ఓ

రాయదుర్గం రూరల్: ఓటర్ల నమోదుకు , అడ్రస్ మార్పులు, చేర్పుల కోసం ఇంకా దరఖాస్తులు వస్తున్నందున సవరణ చేసిన ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణకుమారి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె అన్ని పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు.

వేలం ద్వారా రూ.58 వేల ఆదాయం



ద్విచక్ర వాహనాల వేలంలో పాల్గొన్న సెబ్ ఏఈఎస్ శ్రీరామ్

కణేకల్లు: ద్విచక్ర వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.58,410 ఆదాయం వచ్చినట్లు సెబ్ ఏఈఎస్ శ్రీరామ్ తెలిపారు. కణేకల్లు సెబ్ పోలీసుస్టేషన్ పరిధిలో మద్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఐదు ద్విచక్ర వాహనాలను బుధవారం వేలం వేశారు. అనంతరం కణేకల్లు చెరువు కట్టపై టెట్రా ప్యాకెట్లను సెబ్ పోలీసులు జీపుతో ధ్వంసం చేశారు. కార్యక్రమంలో సెబ్ సీఐ మురళికిశోర్, ఎస్‌ఐ ప్రసాద్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి



విడపనకల్లులో ప్రచారం చేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

విడపనకల్లు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని వడ్డెర సంఘం నాయకులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కూడేరు మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, ఉరవకొండ మండల వడ్డెర సంఘం సెక్రటరీ భీమేష్, నాయకులు రామన్న, హంపయ్య, హరి, ఎర్రిస్వామి, జల్లిపల్లి ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ టైలర్స్ డే



కేక్ కట్ చేస్తున్న యూనియన్ నాయకులు

ఉరవకొండ: స్థానిక క్లాక్‌టవర్ వద్ద టైలర్స్ యూనియన్ అధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు జంగ్లీ నగేష్ అధ్వర్యంలో టైలర్స్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు అందించారు.

రాయదుర్గంటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు అండగా నిలిచారని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని నేసేపేటలోని పలు చోట్ల టైలర్లు, గార్మెంట్ యూనిట్స్‌ల్లోని టైలరింగ్ కార్మికుల వద్దకు వెళ్లి ఆమె టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయ పలకరింపు నిర్వహించారు. వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నాయకులు పొరాళ్ల శివకుమార్, గిరిజపతి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి

రాయదుర్గంటౌన్: నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం నారాయణ స్కూల్ ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు శశి, సుదీప్, కార్తీక్, మల్లికార్జున, తరుణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గంలో అభివృద్ధి పనుల జోరు



ఎంపీ నిధులతో నిర్మించిన బార్ అసోసియేషన్ భవనం



యాటకల్లులో నిర్మించిన శ్మశాన వాటిక ప్రహరీ

- రూ.4.18 కోట్ల నిధులు మంజూరు చేసిన ఎంపీ రంగయ్య
- తాగునీరు, వీధిలైట్ల ఏర్పాటుకు ప్రాధాన్యత
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలో అనతి కాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య. ఎంపీగా ఉంటూనే పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టారు. కళ్యాణదుర్గం వచ్చినప్పటి నుంచి ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రజా అవసరాలైన స్మశాన వాటికలు, కమ్యూనిటీ భవనాలు, కల్వర్టులు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక వసతుల కోసం 71 పనులకు ఎంపీ నిధుల నుంచి రూ.4.18 కోట్లు మంజూరు చేశారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్య, వీధిలైట్ల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించి పనులు వేగవంతం చేశారు. వీటితో పాటు స్వచ్ఛాంధ్ర స్కీం ద్వారా 16 శానిటరీ పనులకు రూ.1.30 కోట్లు విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా రైల్వే లైన్ డెవలప్‌మెంట్ వర్కుల కోసం రైల్వే కేంద్ర మినిస్టర్ ద్వారా రూ.250 కోట్ల పనులు జరుగుతున్నాయి.

దుర్గంపై ప్రత్యేక మార్క్

కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా ఎంపీ తలారి రంగయ్యను వైఎస్సార్‌సీపీ అధిష్టానం నియమించిన అనతి కాలంలోనే తనకంటూ ప్రత్యేక మార్క్ గుర్తించే దిశగా పనులు చేపడుతున్నారు. సామాన్యులకు అందుబాటులో ఉంటూ నిత్యం గ్రామీణుల మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతుగా కృషి చేస్తూ ముందుకెళ్తున్నారు. ఎంపీ చేపడుతున్న పనులపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎంపీ నిధులతో చేపట్టిన పనులు

చేపట్టిన పని	పనుల సంఖ్య	మొత్తం నిధులు (రూ.లలో)
శ్మశాన వాటికలు	06	47,00,000
బస్ షెల్టర్ మరమ్మత్తులు	01	1,00,000
కమ్యూనిటీ భవనాలు	10	1,15,00,000
కోర్టు, బార్ అసోసియేషన్ భవనం	01	15,00,000
కల్వర్టులు మరియు డ్రైనేజీ కాలువలు	01	10,00,000
తాగునీటికి చేసిన ఖర్చు	31	85,50,000
విద్యుత్ సౌకర్యాలు	10	31,96,000
ప్రభుత్వ హై స్కూల్ మౌలిక వసతులు కల్పన	01	10,00,000
పబ్లిక్ పార్కు ఏర్పాటు	01	5,00,000
ఆర్డీఓ కార్యాలయంలో తాగునీటి సౌకర్యం	01	4,95,000
వీధి లైట్ల ఏర్పాటు	06	73,75,000
మొత్తం	71	రూ.4,18,16,000

దుర్గం సస్యశ్యామలం



ఎంపీ తలారి రంగయ్య అనతి కాలంలోనే వివిధ అభివృద్ధి పనులకు రూ.4 కోట్లు ఖర్చు చేశారు. ఎక్కడ ఏ సమస్య ఉందని తెలిసినా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. రాబోవు రోజుల్లో ఎమ్మెల్యేగా గెలుపొందితే కళ్యాణదుర్గం రూపురేఖలే మార్చివేస్తారనే నమ్మకం ప్రజల్లో ఉంది.

– హనుమంతరాయుడు, కదిరిదేవరపల్లి గ్రామం, కంబదూరు మండలం

కళ్యాణదుర్గం రూపురేఖలు మారుస్తా



రాబోవు రోజుల్లో కళ్యాణదుర్గం రూపు రేఖల్నే మారుస్తా. ఇప్పటికే అతి తక్కువ సమయంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. రోడ్లు, తాగునీరు, వీధి దీపాల ఏర్పాటుతో పాటు ముఖ్యంగా ఇక్కడి యువతకు పరిశ్రమలు, రైతులకు సాగు, తాగునీటిపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నా. ఇక్కడి ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. ఎన్నికలు రాకముందే కోట్లాది రూపాయలు ఖర్చు చేశా. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తా.

– తలారి రంగయ్య, ఎంపీ

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

ఉరవకొండ: వేసవి నేపథ్యంలో పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ లలితమ్మ, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, పార్టీ మండల సమన్వయకర్త ఓబన్న తెలిపారు. బుధవారం స్థానిక 8వ వార్డు బసవేశ్వర కాలనీ, పాతపేట బీరప్ప ఆలయం వద్ద రూ 3.లక్షలతో నూతన బోర్వెల్ సిస్టం ట్యాంకులకు భూమి పూజ చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

స్థానిక లక్ష్మి నరసింహస్వామికాలనీలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ లలితమ్మ భూమిపూజ చేశారు. కాలనీలోని బాలాంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి రూ2 లక్షల పంచాయతీ నిధులతో రోడ్డు నిర్మాణం తలపెట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ లలితమ్మ, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు మాట్లాడుతూ పట్టణంలోని పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.



ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్, నాయకులు

జగనన్నతోనే పేదల అభ్యున్నతి

బొమ్మనహాళ్: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించి పేదల అభ్యున్నతికి సీఎం జగనన్న కృషి చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి ఆయనను సీఎంగా చేసుకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగుతాయి' అని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం మండలంలోని లింగదహాళ్, శ్రీరంగాపురం క్యాంపు, కృష్ణాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంసీహెచ్ రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, శ్రీకాంత్‌రెడ్డి, చిదానంద, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ ఎంపీపీ లాలుసాబ్, సర్పంచ్‌లు లింగన్న, పరమేశ్వర, ముక్కన్న, ఆంజినేయులు, జయరామ్‌రెడ్డి కోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లింగదహాళ్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

వజ్రకరూరు: ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. బుధవారం కొనకొండ్ల గ్రామంలో రూ.2 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనకొండ్ల ఉపకేంద్రంతో కొనకొండ్ల, గూళ్యపాళ్యం, ఛాయాపురం, పొట్టిపాడు, చిన్నహోతురు, గడేహోతురు, కమలపాడు, కమలపాడు తండా తదితర గ్రామాల రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి వీలుందన్నారు. దీంతోపాటు ఉరవకొండ నియోజకవర్గంలో మరి కొన్ని విద్యుత్ ఉపకేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయని, వాటిని త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. షిర్డీసాయి కంపెనీ ప్రతినిధి రవి, విద్యుత్ డీఈ రాజశేఖర్, డిప్యూటీ ఏడీ మహేష్, ఏడీఈ రంగస్వామి, ఏఈ షెక్షా వలి, సర్పంచు నంచర్ల ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తదితరులు

మంచి చేసిన జగనన్నను దీవించండి

రాయదుర్గంటౌన్: రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలతో పేదలకు మంచి జరుగుతోంది. ఈ మంచి ఇలానే కొనసాగాలంటే మరోసారి సీఎంగా జగనన్నను దీవించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప కోరారు. పట్టణంలోని 1వ సచివాలయంలో (1, 2 వార్డులకు) లబ్ధిదారులకు ఉచితంగా చేయించిన రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలను బుధవారం వార్డు కౌన్సిలర్ భీమనపల్లి నాగవేణి, వార్డు ఇన్‌చార్జ్ దివాకర్‌లతో కలిసి చైర్‌పర్సన్ శిల్ప పంపిణీ చేశారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని ఆవులదట్ల గ్రామంలోని సచివాలయం వద్ద ఉపసర్పంచ్ వెంకటేశ్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవారం 62 మందికి జగనన్న ఇంటి హక్కు పత్రాలను లబ్ధిదాలరులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ నాయక్, ధర్మా నాయక్ , వన్నూరుస్వామి, పంచాయితీ కార్యదర్శి కొల్లప్ప, వీఆర్‌ఓ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప

సంక్షిప్త సమాచారం

నేడు ఎంపీ తలారి రంగయ్య పర్యటన

కళ్యాణదుర్గం: ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య గురువారం కళ్యాణదుర్గం మండలంలోని పలు పంచాయతీల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు ఎంపీ కార్యాలయం నుంచి బుధవారం పత్రికా ప్రకటన విడుదలైంది. పాతచెరువు, గోళ్ల, శీబావి, ఓబుళాపురం, నుసికొట్టాల తండా, నుసికొట్టాల, కదరంపల్లి, వెంకటాపురం, పింజిరి కొట్టాల, కడదర కుంట, మంగళకుంట, తిమ్మసముద్రం, ఎం.కొండాపురం, వెంకటంపల్లి, ముద్దినాయనపల్లి, మొక్తికాపురం, కాపర్లపల్లి తండా, కాపర్లపల్లి, పీటీఆర్ పల్లి, వర్లి, తూర్పు కోడిపల్లి, మల్లిపల్లి గ్రామాల్లో ఎంపీ పర్యటిస్తారన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలకు రూ.12 లక్షల మంజూరు

కుందుర్పి: స్థానిక ఐకేపీ కార్యాలయం, ప్రధాన కూడలి ఎమ్మార్సీ ఆవరణలో రెండు చోట్ల మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీ తలారి రంగయ్య రూ.12 లక్షల నిధులు మంజూరు చేశారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త రంగయ్య మహిళ సమస్యలను గుర్తించి అడిగిన వెంటనే మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని డ్వాక్రా సంఘాల సభ్యులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు.

నేడు తెనగల్లులో మైలార లింగేశ్వరస్వామి రథోత్సవం

కుందుర్పి: మండలంలోని తెనగల్లు గ్రామంలో మైలార లింగేశ్వస్వామి రథోత్సవం గురువారం సాయంత్రం వైభవంగా జరగనుంది. గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. రథోత్సవం సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

కణేకల్లు: మార్చి 3న నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కణేకల్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గూడెన్న పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం పల్స్‌పోలియో కార్యక్రమంపై సమీక్ష సమావేశం జరిగింది.

పోలీసుల సోదాలు

కళ్యాణదుర్గం: ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోలీసులు అనుమాతుల ఇళ్లలో సోదాలు చేపట్టారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పట్టణ సీఐ హరినాథ్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి

బొమ్మనహాళ్: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్ట చతుష్టయంతో యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. సీఎం జగన్‌ని గద్దె దింపడమే లక్ష్యంగా టీడీపీ, బీజేపీ, జనసేన కుట్ర పూరిత రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్షాల మైండ్ గేమ్‌లో భాగంగా ప్రభుత్వంపై వారి అనుకూల పత్రికలు, మీడియా దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. వారెన్ని కుట్రలు చేసినా ప్రజలు వైఎస్సార్‌సీపీ వేపే ఉన్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎంతమంది చంద్రబాబు నాయుడులు, పవన్ కల్యాన్లు వచ్చినా ప్రజల ఆశీర్వాదం ఉన్న జగన్‌ను ఎవరూ ఏమీ చేయలేరన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజినేయులు, మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, మాజీ ఎంపీపీ లాలుసాబ్, వైస్ ఎంపీపీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పుర వీధుల్లో షంషీర్‌ను ఊరేగిస్తున్న దృశ్యం

వైభవంగా షంషీర్ ఉత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కొండపై వెలసిన సయ్యద్ జాఫర్‌షావలి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున షంషీర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దర్గా నుంచి బళ్లారి రోడ్డులోని బర్కత్‌షావలి దర్గా వరకూ ఉత్సవం కొనసాగింది. భక్తులు జాఫర్‌షావలి కీర్తనలు పఠిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కొండపై దర్గాకు చేరుకోగా ముజావర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంగళవారం రాత్రి దర్గాలో నిర్వహించిన ఖవ్వాలీ అందరినీ ఆకట్టుకుంది. గురువారం జియారత్ కార్యక్రమాలతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని దర్గా కమిటీ నిర్వాహకులు తెలిపారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



బెళుగుప్పలో రాకెట్ ప్రయోగాన్ని వివరిస్తున్న విద్యార్థులు

సాక్షిబృందం: చదువుతోనే శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందుతుందని వక్తలు పేర్కొన్నారు. సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని నేషనల్ సైన్స్ డే బుధవారం రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన శాస్త్ర నమూనాలు అందరినీ ఆకర్షించాయి.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



కరపత్రాలను విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బ్రహ్మసముద్రం: రాష్ట్ర ప్రజలకు మరింత మంచి జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని పొబ్బర్లపల్లిలో సీఎం వైఎస్ జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గంగాధర, నాగరాజు, నగేష్ , ముప్పలకుంట జానీ తదితరులు పాల్గొన్నారు.

పశు సంపద కాపాడుకుందాం



పశు వైద్యులతో సమీక్షిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: గ్రామీణ రైతులకు సంపద అయిన పశువుల్ని సంపదను కాపాడుకుందామని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య సూచించారు. స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయం (సరోజా కాంపౌండ్)లో బుధవారం పశు వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో పశు సంపద సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర విషయాలను తెలియజేశారు. పశువుల అనారోగ్య సమస్యలపై ఆరా తీశారు. ఎప్పటికప్పుడు సీజన్లకు తగ్గట్టు మందులు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రతి పశువుకు ఇన్సూరెన్స్ చేయించుకునేలా పాడి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఏడీలు శ్రీనివాసగుప్తా, నాగలింగేశ్వరరెడ్డి, డాక్టర్లు రమేష్, నాగరాజులు పాల్గొన్నారు.

అన్నీ అవాస్తవాలే ..

గుమ్మఘట్ట: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సక్రమంగా తాగునీరు అందుతోందని డిప్యూటీ డీఈఓ శ్రీదేవి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్యపై డిప్యూటీ డీఈఓ శ్రీదేవి బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు అందడం లేదని, నిల్వ ఉన్న నీటిలో కొందరు విద్యార్థులు ప్లేట్లను కడుగుతున్నారని కొంత మంది వీడియోలు తీసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్యను పరిశీలించాలని డిప్యూటీ డీఈఓ శ్రీదేవిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిన చేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల వద్ద ఆరా తీశామని, నీటి సమస్య అనేది అవాస్తవమని శ్రీదేవి తెలిపారు. జగనన్న గోరుముద్దను రుచి చూసి సంతోషం వ్యక్తం చేశారు. నిరాధార ఆరోపణలు చేస్తు విద్యార్థుల మనోభావాలు దెబ్బతినేలా ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఆమె వెంట ఎంఈఓ రామచంద్ర–2 తదితరులు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులుగా చేయడమే లక్ష్యం



మాట్లాడుతున్న ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛూ ఫెర్రర్

కళ్యాణదుర్గం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి మహిళను లక్షాధికారిగా చేయడమే ఆర్డీటీ లక్ష్యమని ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛూ ఫెర్రర్ అన్నారు. స్థానిక ఆర్డీటీ ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో బుధవారం అన్నే ఫెర్రర్ కో–ఆపరేటివ్ బ్యాంక్‌కు సంబంధించి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంఛూ ఫెర్రర్ మాట్లాడుతూ.. మహిళలు కో–ఆపరేటివ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసుకుని స్వయంగా నడుపుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం కళ్యాణదుర్గం ప్రాంతంలో 139 మంది మహిళలకు రూ.23.60 లక్షల చెక్కులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత డైరెక్టర్ విశాలా ఫెర్రర్, సంస్థ చైర్మెన్ తిప్పేస్వామి, కళ్యాణదుర్గం రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు, ఏటీఎల్ మీనాక్షి, ఎస్టీఎల్‌లు సూర్యనారాయణ, క్రిష్టయ్య, నారాయణస్వామి పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

కళ్యాణదుర్గం రూరల్: అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుద్దామని మాంఛో ఫెర్రర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో బుధవారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.